ఆంధ్రజ్యోతి
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.4 ; కనిష్ఠం 24.3
కామారెడ్డి జిల్లా వార్తలు
5
మంగళవారం 1 జూలై 2025



ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రైతన్నకు భరోసా!







రైతు భరోసా
ప్రతి ఏటా
₹15000 (రైతులు, కౌలు రైతులకు)
₹12000 (వ్యవసాయ కూలీలకు)
వరి పంటకు ₹500 బోనస్

- పక్షం రోజుల్లోనే జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రైతుభరోసా
- జిల్లాలో 3,03,944 మంది రైతుల ఖాతాలో పెట్టుబడిసాయం
- రూ.306 కోట్ల నగదు రైతుల ఖాతాలో జమ
- వడ్డీ వ్యాపారులు, బ్యాంకుల చుట్టూ తప్పిన ప్రదక్షిణలు
- రైతులకు ఆసరా అవుతున్న పెట్టుబడి నగదు
- జిల్లాలో 5.36 లక్షల ఎకరాలలో వివిధ పంటల సాగు

కామారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రభుత్వం వానకాల సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సాయం రైతులకు అందించింది. జిల్లాలో 3,03,944 మంది రైతుల ఖాతాలో విడుతల వారిగా రూ.306 కోట్ల నగదును జమ చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సీజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పక్షం రోజుల్లోనే అర్హులైన రైతుల ఖాతాలో రైతుభరోసా నగదు జమచేయడంపై జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతుభరోసా అందడంతో పంటల సాగుపై అన్నదాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సీజన్‌కు ముందుగానే పెట్టుబడిసాయం అందడంతో పంటల సాగులో పెట్టుబడి ఇబ్బందులు తొలగినట్లు అయింది. కాగా జిల్లాలో 5.36లక్షల ఎకరాలలో వివిధ పంటల సాగు కానున్నాయి. ఇప్పటికే అడపదడప కురుస్తున్న వర్షాలతో రైతులు పంటల సాగులో నిమగ్నమయ్యారు. ఆరుతడి పంటలను జిల్లాలో విస్తారంగా సాగుచేస్తున్నారు.

సాగు ప్రారంభంలోనే..

సాగు పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. దుక్కులు దున్నడానికి విత్తనాలు విత్తేతుందుకు పెట్టుబడి కోసం రైతులు బ్యాంకులు, వడ్డీ వ్యాపారుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి తప్పింది.బంగారు ఆభరణాలు సైతం తాకట్టు పెట్టి అప్పులు తెవాల్సి వచ్చేది. ఈ ఏడాది ఆ ఇబ్బంది లేకుండా రాష్ట్రప్రభుత్వం రైతుభరోసా పథకం అమలు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలాచోట్ల ఇప్పటికే పత్తి, సోయా, మొక్కజొన్న, కందులు లాంటి పంటలను సాగుచేస్తుండగా కలుపునకు వచ్చాయి. ఇప్పటి వరకు సరైన వర్షాలు లేకపోవడంతో వరి సాగు పనులు ఆలస్యం అవుతున్నాయి. అయినప్పటికి నిజాంసాగర్ ఆయకట్టుకింద వరినాట్లు రైతులు వేస్తున్నారు. వర్షాలు పడి చెరువులు, జలశయాలు నిండితే వరినాట్లు మరింత ఊపందుకునే అవకాశం ఉంది.

5.36 లక్షల ఎకరాలలో సాగు విస్తీర్ణం

ఏటా వానకాలంలో వ్యవసాయశాఖ సాగు అంచనా సిద్ధం చేస్తోంది. అందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈసారి వానకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 5,36,140 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేశారు. ఇందులో ఎక్కువగా వరిపంట సాగవుతుందని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 3,18,342 ఎకరాల్లో వరి, 84,220 ఎకరాల్లో సోయాబిన్, 52,016 ఎకరాల్లో మొక్కజొన్న, 34,459ఎకరాల్లో పత్తి, 21,300 ఎకరాల్లో కందులు, 2,993 ఎకరాల్లో మినుములు, 4347 ఎకరాల్లో పెసర్లు, 4100 ఎకరాల్లో చెరుకు, ఇతర పంటలు 2200 ఎకరాలలో సాగవుతాయని అంచనా వేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటలు రైతులు సాగుచేస్తున్నారు. ఈ ఆరుతడి పంటలు సుమారు లక్ష 10వేల ఎకరాలలో సాగవుతున్నాయి. పత్తి, సోయా, మొక్కజొన్నలో రైతులు కలుపు తీస్తున్నారు.

మండలాల వారీగా అందిన పెట్టుబడి సాయం

జిల్లాలోని 25 మండలాల్లో రైతుభరోసా పథకం కింద 3.28లక్షల మంది రైతులు ఉన్నారు. ఇందులో ఇప్పటివరకు 3,03,944 మంది రైతుల ఖాతాలో రూ.306కోట్ల రైతుభరోసా నగదును ప్రభుత్వం జమచేసింది. మండలాల వారిగా ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలంలో మొత్తం రైతులు 16,853 మంది ఉండగా రావాల్సిన భరోసా నిధులు రూ.10.61 కోట్లు ఇందులో 13,772మంది రైతులకు రూ. 10.15 కోట్లు నగదు జమఅయ్యాయి. భిక్కనూరులో 15,606 మంది రైతులకు రూ.14.08 కోట్లు రావాల్సి ఉండగా ఇందులో 14,468 మంది రైతులకు రూ.13.73 కోట్లు వచ్చాయి. దోమకొండ మండలంలో 8,659 మంది రైతులకు రూ.8.22 కోట్లు రావాల్సి ఉండగా ఇందులో 7,776 మందిరైతులకు రూ.8.04 కోట్లు వచ్చాయి. బీబీపేట మండలంలో 10,609మంది రైతులకు రూ.8.51 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 9,640 మందిరైతులకు రూ.8.35 కోట్లు వచ్చాయి. మాచారెడ్డి మండలంలో 8,344 మంది రైతులకు రూ.9.29కోట్లు రావాల్సిఉండగా ఇందులో 7,771 మంది రైతులకు రూ.9.04 కోట్లు వచ్చాయి. పల్వంచ మండలంలో (మిగతా 8వపేజీలో..)

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

- రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నసురుల్లాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయికి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను బాగా చదువుకొని పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం శ్యామల, ఎంఏవో చందర్, ఎమ్మార్వో సువర్ణ, ఎంపీడీవో సూర్యకాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పంచాయతీ సెక్రటరీ హనుమవ్వ, ఆయా శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి నియామితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పార్టీని ఏ పనులు అప్పగించిన విజయవంతంగా పూర్తిచేస్తానని తెలిపారు.

నవోదయలో ప్రవేశానికి 29 వరకు గడువు

కామారెడ్డి టౌన్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు కోసం ఈనెల 29 వరకు గడువు ఉన్నట్లు డీఈవో రాజు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు సమర్పించేందుకు నవోదయ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.



గోపాల మిత్రలకు 9 నెలలుగా వేతనాల్లేవ్!
- ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు
- ప్రభుత్వం పట్టించుకోవాలని గోపాల మిత్రుల వేడుకోలు

7

రైతులకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్
- 60 ఏళ్లు దాటిన రైతులకు పెన్షన్ పథకం
- 18 నుంచి 40 ఏళ్ల రైతులు అర్హులు
- రూ.55 నుంచి ప్రీమియం

7

ఆదర్శ పాఠశాలలకే ఆదర్శం
- 'పది'లో పదేళ్లుగా 100 శాతం ఉత్తీర్ణత
- నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు 11మంది విద్యార్థుల ఎంపిక



అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్

- 12 తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనం సీజ్
- 16 కేసులలో నిందితుడైన మహేశ్‌తోపాటు ఆరుగురి అరెస్టు : సిరిసిల్ల ఎస్పీ మహేశ్ బి.గీతే వెల్లడి
- నిందితుల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసులు

సిరిసిల్ల క్రైం, జూన్30 (ఆంధ్రజ్యోతి): వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల మూఠాను అరెస్ట్‌చేసి 12తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశామని సిరిసిల్ల ఎస్పీ మహేశ్ బి.గీతే తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్లా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పలు జిల్లాల్లో 16 కేసులలో నిందితుడిగా ఉన్న జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన బోడాసు మహేశ్(30), నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన గద్దల స్వప్న, గోత్రాల బాలమణి, కుమార్‌నగర్‌కు చెందిన ఠాకూర్ విశాల్‌సింగ్, జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీనివాస్, నేరెళ్ల రాణిలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. జగిత్యాల జిల్లా వెల్లుట్లకు చెందిన మహేశ్ అనేవ్యక్తి నిజామాబాద్ జిల్లాకు చెందిన గద్దల స్వప్న, విశాల్‌సింగ్, జగిత్యాల జిల్లా నెరెళ్ల శ్రీనివాస్, రాణి, గోత్రాల బాలమణి అనే వారితో ఒక ముఠాగా ఏర్పడ్డారన్నారు. ఈ ముఠా రాత్రివేళల్లో తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా చేసుకొని ఆర్మూర్, నిజామాబాద్, వేములవాడ, కోనరావుపేట, బోయిన్‌పల్లి ప్రాంతాల్లో దొంగతనం చేయడానికి సరైన సమయం కోసం వేచిచూశారు. ఈ ముఠా ఇదే ఏడాది మే 2, 23తేదీలలో వేములవాడ పట్టణంలోని సాయినగర్ ప్రాంతంలో దొంగతనానికి పాల్పడ్డారు. మే 11, 16, 25న, జూన్ 2, 7, 161న ఆర్మూర్‌లో, జూన్ 12న వేములవాడలో దొంగతనాలకు పాల్పడగా సాంకేతికత ఆధారంగా సోమవారం వేములవాడ అర్బన్‌లోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరివద్ద 12తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు. ఈ దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు అనిల్‌కుమార్, వెంకట్రాజం, కానిస్టేబుల్స్ గోపాల్, పంతులు, లత, సాహెబ్ హుస్సెన్, దేవేందర్, సంయుద్దిన్‌లను ఎస్పీ అభినందించారు.

పాఠశాల ఆవరణలోని టాయిలెట్లను కూల్చేసిన వారిపై చర్యలేవీ!?

- ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు
- ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ

నిజాంసాగర్, జూన్30 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలం వెనగలూరు గ్రామంలోగల ప్రాథమిక పాఠశాల ఆవరణలో 20ఏళ్ల క్రితం నిర్మించిన బాత్ రూమ్‌లు, టాయిలెట్ల స్థలం తనదంటూ ఓ వ్యక్తి వాటిని కూల్చేశారు. ఫలితంగా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. అయితే దీనిపై అటు పోలీసులు గానీ, ఇటు విద్యాశాఖ (మిగతా 8వపేజీలో)

కూల్చి వేయగా మిగిలిన గోడలు ఇవే..



అధికారులు జవాబుదారీగా పనిచేయాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ • ప్రజావాణిలో 141 దరఖాస్తుల స్వీకరణ





దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డిటౌన్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): అధికారులు జవాబుదారిగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండొరెస్‌మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కులకుశంగా పరిశీలించాలని ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం చూడాలని, ఆ సమాచారాన్ని దరఖాస్తుదారుడికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు విక్టర్, చందర్‌నాయక్, డీఆర్‌డీఓ పీడీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్‌లో చేపల వేట నిషేధం

- నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తే చర్యలు: ఎఫ్‌డీవో డోల్‌సింగ్

నిజాంసాగర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో జూలై, ఆగస్టు మాసంలో జాలరులు చేపలు వేటాడాన్ని నిషేధించినట్లు ఎఫ్‌డీవో డోల్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపలు వేటాడే మండలాలైన ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, నిజాంసాగర్, నిజాంపేట, శంకరంపేట పరిధిలోని గ్రామాల జాలరులు చేపలవేటకు రెండు మాసాలపాటు వెళ్లొద్దని సూచించారు. నిషేధాజ్ఞలను పాటించని జాలురులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రెండు మాసాలపాటు తల్లిచేపలు అండకోశం ధరిస్తాయని పేర్కొన్నారు. ఆదేశాలను బేఖాతరు చేస్తే కేసు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

బిల్లులు రాక.. వడ్డీలు కట్టలేక..

- మనోవేదనకు గురవుతున్న మాజీ సర్పంచులు • అభివృద్ధి చేస్తే అప్పులే మిగిలాయని ఆవేదన
- తెచ్చిన అప్పులకు పెరిగిపోతున్న వడ్డీలు • పదవీకాలం ముగిసి ఏడాదైనా మంజూరు కాని నిధులు



కళ్యాణి గ్రామ పంచాయతీ భవనం

ఎల్లారెడ్డి,జూన్30(ఆంధ్రజ్యోతి): గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మాజీ సర్పంచ్‌లు నిధులు మంజూరు కాకపోయినా సొంతగా అప్పులు తెచ్చి గ్రామంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేశారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన వారికి అప్పులే మిగిలాయి. 2022, 2023లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ఒత్తిడి తీసుకురావడంతో గత్యంతరం లేక నాటి సర్పంచ్‌లు బయట నుంచి పెద్ద మొత్తంలో అప్పులు తీసుకువచ్చారు. ఒక్కో గ్రామ పంచాయతీకి మాజీ సర్పంచ్‌లు సుమారు ఐదు నుంచి రూ.20లక్షల వరకు పనులు పూర్తిచేసి బిల్లులు రాక ఎదురు చూస్తున్నారు. రెండేళ్లు గడిచినప్పటికీ గత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయలేదు. దీంతో నాటి సర్పంచ్‌లు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో అవి ఎలా తీర్చాలని మనోవేదనకు గురవుతున్నారు. జిల్లాలో 24 మండలాలు, 526 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఎస్డీఎఫ్ నిధులు మంజూరు చేస్తామని చెప్పి, నిధులు మంజూరు చేయలేదని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పెండింగ్‌లోనే ఉన్నాయి. నాటి గ్రామ సర్పంచ్‌లు అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ మీద వడ్డీలు పెరిగిపోతున్నాయని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం (మిగతా 8వపేజీలో..)

ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

- రఘువీర్‌గౌడ్, మాజీ సర్పంచ్, కళ్యాణి గ్రామం



గ్రామాన్ని అభివృద్ధిచేయాలన్న ఉద్దేశంతో అప్పులు తీసుకువచ్చి గ్రామాల్లో శానిటేషన్, వీధిదీపాలు, మోటార్ల మరమ్మతులు ట్రాక్టర్, డిజిల్, డంపింగ్ యార్డు, సీసీ పనులు చేశాం. సుమారు లక్షల రూపాయలు గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేశాను. తెచ్చిన డబ్బులకు వడ్డీల మీద వడ్డీలు పెరుగుతున్నాయి. బిల్లులు మాత్రం రావడం లేదు. ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్‌ల బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నాం.

బిల్లులు రాగానే అందజేస్తాం..

- మురళీ, జిల్లా పంచాయతీ అధికారి, కామారెడ్డి

గ్రామాల్లో మాజీ సర్పంచ్‌లు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాం. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాగానే మాజీ సర్పంచ్‌ల పెండింగ్ అభివృద్ధి పనుల బిల్లులను వారికి అందజేస్తాం.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



ఎత్తొండలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

కోటగిరి,జూన్30(ఆంధ్రజ్యోతి): వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. కోటగిరి మండలంలోని ఎత్తొండ, యాద్గార్‌పూర్, వల్లభాపూర్ గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో సుమారు 3వేల మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించామన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. అనంతరం పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను చేపడితే దశల వారిగా బిల్లులు చెల్లిసామన్నారు. గ్రామాలల్లో పరిసరాల పరిశుభ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు., సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



ఏర్గట్లలో మాట్లాడుతున్న డీఎల్పీవో శివకృష్ణ

ఏర్గట్ల, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల ప్రత్యేక అధికారి శివకృష్ణ అధ్యక్షతన గ్రామ పంచాయతీ, ఆరోగ్య, ఐసీడీఎస్, ఐకేపి సిబ్బందికి వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. అందులో భాగంగా ప్రతీ మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఫ్రైడే - డ్రైడే జ్వర సర్వే నిర్వహించాలని, రోడ్లు, మురికి కాలువల్లో ఈనరు నిలువ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న గుంతల్లో ఆయిల్ బెలూన్స్ వేయించాలని, దోమల నివారణ మందులు, ఫాగింగ్ చేయించాలని, మహిళా గ్రూప్ సమావేశాల్లో ఆరోగ్య సూత్రాలు పాటించాలని శివకృష్ణ సూచించారు. అనారోగ్య పరిస్థితులు ఉంటే పీహెచ్‌సిలో అన్ని రకాల రక్త పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్, ఆరోగ్య శాఖ సిబ్బంది, జీపి కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎంఈవో, హెచ్‌ఎంలను అభినందించిన డీఈవో



ఎంఈవోను సన్మానిస్తున్న డీఈవో అశోక్

బాల్కొండ,జూన్30 (ఆంధ్రజ్యోతి):2025-26 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయిలో అత్యధికంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినందుకు గాను, గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన వివిధ వినూత్న కార్యక్రమాల పట్ల మండల ప్రాథమిక పాఠశాల చిట్టాపూర్, ప్రేమ్‌నగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామస్వామి,శేర్లశ్రీనివాస్‌గౌడ్‌లను అభినందించి జిల్లా విద్యాధికారి అశోక్‌ని సోమవారం సన్మానించారు.ఈకార్యక్రమంలో బాల్కొండ, ఆర్మూర్ ఎంఈవోలు బట్టురాజేశ్వర్, రాజగంగారాం,పీఆర్టీయూజిల్లాఅధ్యక్షుడు పొద్దుటూరి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్గుల్‌లో ఒకరి అదృశ్యం

జక్రాన్‌పల్లి , జూన్30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్‌లో లింగం పేట గ్రామానికి చెందిన కోరాబోయిన అశోక్ అదృశ్యమైనట్లు ఎస్సై ఎండీ మాలిక్ రహ్మాన్ సోమవారం తెలిపారు. అశోక్ 28న రాత్రి 9 గంటలకు జక్రాన్‌పల్లిలోని తన స్నేహితునిడిని కలిసి వస్తానని చెప్పి బైక్ పై వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. తండ్రి ప్రభురాజ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం అదృశ్యం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి'

నిజామాబాద్ కల్చరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని చెరకు ఉత్పత్తిదారుల సంఘ జిల్లా కన్వీనర్ ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్యతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు నాయకులు గంగాధర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌కు కోర్టు మంజూరుపై హర్షం

భీమ్‌గల్ , జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో నూతన కోర్టును మంజూరు చేయడంపై మండల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. సోమవారం సమావేశంలో మాట్లాడుతూ మారుమూల మండలమైన భీమ్‌గల్‌కు కోర్టు అవసరం ఉందని, గతంలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ దృష్టికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీసుకెళ్లడంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మండల ప్రజల అవసరాల మేరకు కోర్టును మంజూరు చేసిందని మండల అధ్యక్షుడు స్వామి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు అనంతరావు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ హద్దుల సర్వేచేయించాలని కలెక్టర్‌కు వినతి



ఆర్గొండ గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామస్తులు

రాజంపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ హద్దుల సర్వే చేయించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ సరిహద్దుల విషయంపై ప్రత్యేక అధికారి ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారన్నారు. గ్రామాల పంచాయతీ హద్దులు సర్వేచేయించి, సరిహద్దులు విభజించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరామని తెలిపారు.

బీర్కూర్ మండల పద్మశాలి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

బీర్కూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సిరిగాద లక్ష్మీనర్సింలు ఆదేశాల మేరకు పద్మశాలి సంఘం సభ్యులు సమావేశమయ్యారు. సమావేశంలో బీర్కూర్ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వంగరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా అన్నం గంగాధర్, కోశాధికారిగా దీకొండ సంతోష్, ఉపాధ్యక్షులుగా గాజుల పండరి, రాము, నాగరాజు, కార్యదర్శిగా సత్యనారాయణ, శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. బాన్సువాడ మున్సిపల్‌చైర్మన్ జంగం గంగాధర్, గంట్యాల బాలకృష్ణ, గూడశ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షుడు దీకొండ రమేష్‌ల సమక్షంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి పెద్దపీట



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్,జూన్30(ఆంధ్రజ్యోతి): భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం బోధన్‌లోని ఆచన్‌పల్లిలో గల అలివేలు మంగమ్మ ఆలయం నుండి ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్నాథ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని, ప్రజలు కూడా ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. బోధన్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను భక్తిమార్గంలో నడిపిస్తున్నాయని ఇస్కార్ నిర్వాహకులను అభినందించారు. ఇస్కాన్ సంస్థకు 4ఎకరాల భూమి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు భక్తిమార్గంలో కొనసాగాయాలని సూచించారు. అనంతరం హరే కృష్ణ, హరే రామ, రామ రామ హరే హరే భక్తి గీతాలతో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. రథయాత్ర ఆచన్‌పల్లి నుండి ప్రారంభమై శక్కర్‌నగర్ చౌరస్తా కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా శివాలయం కమాన్ మీదుగా టీటీడీ కల్యాణం వరకు వైభవంగా సాగింది. రథయాత్రలో మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు, కొలాటాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీమాన్ వైష్ణవాంగ్రి సేవక్ దాస్, ఇస్కాన్ ప్రతినిధులు అశోక్ ఆత్మ సీతారాయి దాస్, రత్నమయి రాధిక దేవిదాస్, కేశవ కరుణనిధి దాస్, యాదవ్ ప్రతి గోవింద్ దాస్, నర్సింలు ప్రభుజీ, తిమ్మన్న ప్రభుజీ, శివారాం, గంగస్వామి ప్రభుజీలతో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, అంకు దాము, శరత్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

● బోధన్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

బోధన్‌రూరల్: బోధన్ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని మంచి ర్యాంకులు సాధించి బోధన్ పేరును నిలబెట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌కు చెందిన ప్రణయ్ సాయి హైదరాబాద్ ఐఐటీలో సీటు సాధించడంపై విద్యార్థినిని అభినందించారు. ఆలిండియా లెవెల్‌లో శక్కర్‌నగర్‌కు చెందిన ప్రణయ్ సాయి 279ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, విద్యార్థి తండ్రి కారం స్వామి, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

● ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి పెద్దపీట

బోధన్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యారంగానికి పెద్దపీట వేసిందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ మండలంలోని భవానీపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, గ్రామస్థులు శివన్నారాయణ, గ్రామస్థులు న్నారు.

● ప్రజల సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి

బోధన్‌రూరల్: బోధన్ నియోజకవర్గ ప్రజల సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ భూభారతి, రేషన్ కార్డు సమస్యలపై మాట్లాడారు. తెల్లరేషన్ కార్డుల జారీ పేరుతో కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న మీ సేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు సంక్షేమ పథకాల కోసం, రేషన్ కార్డుల కోసం దళారులను ఆశ్రయించవద్దన్నారు. ఇందిరమ్మ లబ్దిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లిస్తుందన్నారు. గ్రామాలలో పరిశుభ్రత తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీలు, రోడ్లు, కల్వర్టులను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతూ పదవ తరగతిలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీక్ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావులతో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవీపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి వారిని చూసి తమ నాయకుడిగా ఎన్నుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరా జీవిత భీమా చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఐకేపీ ఆధ్వర్యంలో రుణాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకున్న వారు అనుకోకుండా గెలిస్తే ప్రజల సొమ్మును దోచుకునే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మోస్రా సాయిరెడ్డి, భగవాన్, తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీవో నాగనాథ్ తదితరులున్నారు.

● అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి

నవీపేట,జూన్30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాసర ప్రధాన రహదారికి ఇరువైపులా చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు యువకులు సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు యువకులు పేర్కొన్నారు.

పసుపు రైతుల కల నెరవేరింది



మాట్లాడుతున్న జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్

ఆర్మూర్‌రూరల్, జూన్30 (ఆంధ్రజ్యోతి): పసుపు రైతుల ఎన్నో సంవత్సరాల చిరకాల వాంచయ ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో నెరవేరిందని బీజేపీ జిల్లా అధికార ప్రతి నిధి కలిగోట గంగాధర్ తెలిపారు. సోమవారం పట్ట ణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్టంతో పాటు మధ్య ప్రదేశ్, మహారాష్టలో పసుపు పంటను అధి కంగా పండిస్తుంటారని ఎంపీ అర్వింద్ మన ప్రాంత రైతుల పట్ల ఉన్న ప్రేమతో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం మొట్టమొదటి చైర్మన్ ను మన ప్రాంత వ్యక్తి పల్లె గంగా రెడ్డికి ఇవ్వడంతో రైతులు గర్వంగా భావిస్తున్నారని దీంతో నరేంద్రమోదీ నాయ కత్వంలో పూర్తి రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారని అన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మం త్రులు అమిత్ షా, కిషన్‌రెడ్డిలతో పాటు లోక్‌సభ సభ్యులు ధర్మపూర్వి అర్వింద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ నాయకులు తోట నారాయణ, బ్రహ్మన్‌పల్లిడ్ల గంగులీ పాల్గొన్నారు.

వెల్మల్‌లో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు



పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ.30లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న పొద్దుటూరి వినయ్‌రెడ్డి

నందిపేట, జూన్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్మల్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరైనాయి. గ్రామస్తులు ఆర్మూర్ ఇన్‌చార్జీ వినయ్ రెడ్డిని కోరగా ఆయన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ద్వారా రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించారు. సోమవారం ప్రొసిడింగ్ కాపీని గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్‌లు పొద్దుటూరి వినయ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, గాదారి గోపి, శ్రీధర్, రాజేందర్, మల్లేష్, కిషన్, ముదిరాజ్ సంఘ సభ్యులు భూమేష్, అశోక్, తధితరులు ఉన్నారు.

మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

ఆర్మూర్ టౌన్, జూన్30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పేద మహిళలకు లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లను పంపిణీ చేశారు. పేద మహిళలు చేతి వృత్తులకు సంబందించి కుట్టు మిషన్‌ల ద్వారా జీవనోపాధి కలుగుతుందని పలువురు మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షుడు పోల్కం వేణు, కార్యదర్శి దాచిపల్లి సంతోష్, కోశాధికారి అశోక్, చేపూర్ గణేష్, అల్జాపూర్ రాజేశ్, దాసరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటిలో మునిగి యువకుడి మృతి

బోధన్‌రూరల్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన పాలకొండ సాయికుమార్(23) గ్రామ శివారులోని పసుపు వాగులోకి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదశాత్తు వల చుట్టుకుపోయి నీటిలో మునిగి మృతిచెందినట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 10 గంటల సమయంలో సాయికుమార్ చేపలు పట్టడానికి వెళ్లి చేపలు పట్టే వలకు చుట్టుకుపోయి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య అనురాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారని తెలిపారు.

ఎరువుల కొరతపై వినతి

ముప్కాల్ , జూన్30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఎరువుల కొరత ఉందని రైతులు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్‌కు రైతులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డీసీఎంఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు అందుబాటులో ఎరువులు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేర నర్సయ్య, స్వామి, గద్దల గంగారాం, కట్ట గోపి, భూమే శ్వర్ పాల్గొన్నారు.

'శివాలయంలో శివాభిషేకం చేయాలని వినతి'

బోధన్‌రూరల్,జూన్30(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో ప్రదోషపూజ అభిషేకం నిర్వహించాలని దేవాలయ ఈవో రాములు, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారికి సోమవారం భక్తులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోకం శ్రీనివాస్, పూర్మ సతీష్ మాట్లాడుతూ శివాభిషేకం చేయాలని కోరుతున్నామన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి'

ధర్పల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోగల ఎస్సీ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట గది పైకప్పు కూలి పోయే స్థితిలో ఉందని దాన్ని వెంటనే మరమ్మతులు చేపట్టాలని వార్డెన్‌ను కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ మండల అధ్యక్షుడు మహిపాల్, కిషన్, నర్సయ్య, గంగాధర్, సాయిలు, చంటి, గోపి తదితరులు పాల్గొన్నార

'కేజ్‌వీల్స్‌కు ఇనుప పట్టిలు ఏర్పాటు చేసుకోవాలి'

ముప్కాల్, జూన్30 (ఆంధ్రజ్యోతి): తారురోడ్లపై కేజీవీల్స్ ట్రాక్టర్లు నడపడంతో రోడ్లు దెబ్బతింటాయని, రోడ్ల రక్షణకు కేజ్వీల్‌కు ఇనుప పట్టిలు ఏర్పాటు చేసుకోవాలని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కేజీవీల్స్ ట్రాక్టర్లు నడిపితే కేసులతో పాటు జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

బోధన్‌రూరల్,జూన్30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆదివారం కిసాన్ సమ్మేళనానికి కేంద్ర హోంశాఖ మంత్రి వస్తున్న సందర్భంగా జిల్లాలో వామపక్ష పార్టీ నాయకులను, విద్యార్థి సంఘ నాయకులను, ప్రజాస్వామ్యవాదులను అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు శంకర్ గౌడ్, వరదయ్య, వామపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వర్ని : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా సీపీఎం, సీఐటీయూ నాయకులను గృహనిర్బంధం, అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సాయిలు, లింగం, రాజు, సాయి చరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

డొంకేశ్వర్, జూన్30 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ సూచించారు. డొంకేశ్వర్ మండలం సిర్పూర్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇళ్లు నిర్మిస్తున్న లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టినట్లయితే విడుదల వారిగా డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. ఆయన వెంట కార్యదర్శులు నరేష్, కారోబార్ రమేష్, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీపాల్ రాము తదితరులు ఉన్నారు.

ఉర్దూ సాహిత్యంలో డాక్టర్ గుల్ ఏ రాణాకు గౌరవం

డిచ్‌పల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఉర్దూ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గుల్ఏ రాణా ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఉర్దూ అధ్యయన కేంద్రమైన టెక్సస్ యూనివర్సిటీ ఆస్టిన్‌లో ఆమె చేసిన అద్భుతమైన ఉపన్యాసము, వర్క్‌షాప్‌కు గౌరవం లభించింది. జూన్ 4న జరిగిన కార్యక్రమంలో ఆమె ముజ్తబాహుస్సేన్‌తో సహా ఉర్దూ వినోదం హాస్యసాహిత్యంపై చేసిన ప్రదర్శన విద్యావేత్తలు పీహెచ్‌డీ విద్యార్థులు, టెక్సాస్ ఉర్దూ సమాజాసభ్యులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమెను విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య టి.యాదగిరిరావు, రిజిస్ట్రార్ యాదగిరి, ఆర్ట్స్ డీన్ కె.లావణ్య, కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ అభినందించారు.

జాతీయ హాకీ క్రీడల పోటీలకు ఎంపికైన తూంపల్లి క్రీడాకారిణి

సిరికొండ జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : జూలై 3 నుంచి 8 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ సబ్‌జూనియర్ హాకీక్రీడల పోటీలకు తూంపల్లి క్రీడకారిణి బైకన్ జన్విత ఎంపికయ్యారని పీడీ నడక్‌నగేష్ తెలిపారు. తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 25 నుంచి 30 వరకు నిర్వహించిన క్యాంపులో బైకన్ జన్విత మంచి ప్రతిభను ప్రదర్శించడంతో సెలెక్టర్లు జాతీయ క్రీడల పోటీలకు ఎంపిక చేశారని నగేష్ తెలిపారు. జాతీయ హాకీ క్రీడల పోటీలు జార్ఖండ్ రాష్ట్రంలో జరుగనున్నాయన్నారు.

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

● తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం



గోదాంను ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

రుద్రూరు,జూన్30(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎరువుల కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రుద్రూరు మండల కేంద్రంలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా 15లక్షలు, 33లక్షలు సంఘ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాం(గిడ్డంగి)ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎరువల కొరత లేకుండా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను అభివృద్ధి పథంలో తీసుకురావాలని ఆయన సూచించారు. రైతులు, అధికారులు సమన్వయంతోనే సంఘాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో భీమ్‌రావు, సొసైటీ చైర్మన్ సంజీవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పార్లమెంట్ దిశా కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిరాము, తోట సంగయ్య, పత్తి లక్ష్మణ్, సొసైటీ సెక్రటరీ లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఆర్మూర్ టౌన్,జూన్ 30 (ఆంధ్ర జ్యోతి):మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం కమిషనర్‌రాజు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 19, 34వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీ సర్లు మ హేష్, వీణ,జవాన్లు శంకర్, బాజన్న, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం

బాల్కొండ, జూన్30 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయిలో అత్యధికంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించనందుకు గాను, గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన వివిధ వినూత్న కార్యక్రమాల పట్ల మండల ప్రాథమిక పాఠశాల చిట్టాపూర్, ప్రేమ్ నగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామ స్వామి, శేర్ల శ్రీనివాస్ గౌడ్‌లకు అభినందనలు తెలుపుతూ ఇరువురిని సన్మానించారు. మండలంలోని అభివృద్ధి పథకంలో నడుపుతున్న ఎంఈవో ను అభినందించారు. ఈ కార్యక్రకమంలో పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు శ్రీపొద్దుటూరి మోహన్‌రెడ్డి, ఎంఈవో పాల్గొన్నారు.

డీవైఎస్‌వో పదవీ విరమణ

సుభాష్‌నగర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత క్రీడల యువజన శాఖ అధికారిగా ఉన్న ముత్తెన్న సోమవారం పదవీవిరమణ చేయడంతో నూతన డీవైఎస్‌వో కోసం పైరవీలు షురూ అయ్యాయి. జిల్లా డీవైఎస్‌వోగా కొంత కాలంగా పనిచేస్తున్న ముత్తెన్న పదవీ విరమణ చేశారు. దీంతో డీవైఎస్‌వో పోస్టు ఖాళీ అయింది. ఈ పోస్టు కోసం జిల్లాకు చెందిన కొంత మంది సీనియర్ పీఈటీలు పైరవీలు మొదలు పెట్టారు. డీవైఎస్‌వో పోస్టును వ్యాయామ ఉపాధ్యాయులకు, సీనియర్ కోచ్‌లకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ పోస్టు ఖాళీ కావడంతో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిందని కలెక్టర్‌కు పంపించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన డీవైఎస్‌వోను నియమించనున్నారు.

వార్డెన్ లేక మూతబడిన ఎస్సీ హాస్టల్

సిరికొండ జూన్ 30 (ఆంధ్రజ్యోతి) సిరికొండలో గల సాంఘీక సంక్షేమ వసతి (హాస్టల్)గృహానికి వార్డెన్ లేక పోవడంతో మూత బడింది. దీని వల్ల హాస్టల్లో చేరడానికి వచ్చిన దూరప్రాంత విద్యార్థులు,వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సిరికొండ మండల కేంద్రంలో రెండు దశాబ్దాల క్రితం ఎస్సీ హాస్టల్‌ను ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత ఏడాది వరకు ఇక్కడ పనిచేసిన వార్డెన్ సాయికిరన్‌గౌడ్ మోర్తాడ్‌కు బదిలీపై వెళ్లగా గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజరాంను తాత్కాలికంగా ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించిన అధికారులు ఈసారి ఎవరిని నియమించక పోవడంతో హాస్టల్‌లో చేరడానికి వచ్చిన విద్యార్థులకు మూతబడి ఉండడం చూసి వెనక్కి తిరిగి వెళ్లి పోయారు. సిరికొండ హైస్కూల్లో చదివే వివిద గ్రామాలకు చెందిన 60, 70 మంది విద్యార్థులకు వసతి లేక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని హెచ్‌ఎంలు తెలిపారు.

సిద్దులగుట్టపై గోశాల నిర్మాణానికి భూమిపూజ

ఆర్మూర్ రూరల్, జూన్30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నవనాథ సిద్దుల గుట్టపై కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి సోమవారం గోశాల నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గోవుల రక్షణ కోసం దాతల సహకారంతో షెడ్డుతో పాటు ప్రహారీ నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం సిద్దుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు శివాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వాసు, మాజీ కౌన్సిలర్లు సడాక్ వినోద్, కొంతం మురళి, ఆలయ కమిటీ సభ్యులు జిమ్మి రవి, భారత్ గ్యాస్ సుమన్ పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా సందీప్ బాధ్యతలు

భీమ్‌గల్ , జూన్ 30 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ ఎస్సైగా కే.సందీప్ బాధ్యతలు స్వీకరించాడు. ఇక్కడ పనిచేసిన మహేష్ విఆర్‌కు వెళ్లగా నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహించిన సందీప్ ఇక్కడికి బదిలీపై వచ్చి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం పోలీస్‌శాఖ పనిచేస్తుందని ఇందుకు ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

'పదవీ విరమణ సహజం'

రెంజల్,జూన్30(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ రీత్యా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఎంఈవో ఆంజనేయులు అన్నారు. సోమవారం రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మ గంగాధర్ పదవీవిరమణ సందర్భంగా ఆయనతో పాటు ఆయన సతీమణిని శాలువా, పూలమాల, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్తెపు శంకర్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్, తపస్ మండల అధ్యక్షుడు అరుణ్, ఉపాధ్యాయులు గంగాధర్, శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో సిబ్బందికి వీడ్కోలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పోలీసుశాఖలో ఉద్యోగ విరమణ చేసిన మోపాల్ హెడ్‌కానిస్టేబుల్ పోచయ్యను సోమవారం సీపీ సాయిచైతన్య తదితరులు ఘనంగా సన్మానించి జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ పోలీసుశాఖలో ఎంతో పని ఒత్తిడిలో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్క్ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి, నిజామాబాద్ సౌత్‌రూరల్ సీఐ సురేష్, మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాడి పశువులకు చికిత్స అందిస్తున్న గోపాల మిత్రలు



కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలు

గోపాల మిత్రలకు 9 నెలలుగా వేతనాల్లేవ్

● గోపాల మిత్రల గోసలు అనేకం

● ప్రభుత్వం పట్టించుకోవాలని వేడుకోలు

ఆర్మూర్ రూరల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పాడి పశువులకు సకాలంలో చికిత్స అందించేందుకు ప్రభుత్వం కొన్ని దశాబ్దాల క్రితం గోపాల మిత్రల సేవలను ప్రారంభించింది. అప్పటి సమయంలో మండలానికి ఒకే పశు వైద్యశాల ఉండడంతో పశువులకు సకాలంలో చికిత్స అందక పశువులు మృతి చెందడంతో రైతులు నష్టాలను చవిచూసేవారు. పశువులకు త్వరితగతిన చికిత్స అందించాలని వీరి సేవలను వినియోగించు కోవాలన్న ఉద్దేశంతో గోపాల మిత్రల వ్యవస్థను ఏర్పాటు చేసింది. గోపాల మిత్రలు రైతులకు, పశువైద్యాధి కారులకు వారధిగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అనేక కార్యక్రమాలు అమలు పర్చేందుకు క్షేత్రస్థాయిలో వీరు కీలక బాధ్యను నిర్వహిస్తున్నారు. కష్టపడి సేవలందిస్తున్న వీరికి 9 నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో 132 మంది గోపాల మిత్రలు ఉన్నారు. పశువైద్య కేంద్రాలు, ఉపకేంద్రాలు లేని గ్రామాలలో వీరు పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా పాడి పశువుల్లో కృత్రిమ గర్భధారణ చేయిస్తు పాల దిగుబడి సాధించేందుకు తమవంతు కృషి చేస్తున్నారు.

రాత్రనక పగలనక..

గోపాల మిత్రులు విధుల నిర్వహనకు ఒక సమయం అంటు ఉండదు. పశువులకు జబ్బు సోకిన, ఏవైన అనారోగ్య సమస్యలు ఏర్పడిన వీరు రాత్రనక పగలనక వెళ్లి వైద్యసేవలు అందించాల్సి ఉంటుంది. 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన గోపాల మిత్రల వ్యవస్థను ఆనాడు 1500 పశువులకు ఒకరు ఉండాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అనంతరం ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు గ్రామాలను కేటాయించారు. వారికి కేటాయించిన గ్రామాలలో మూగ జీవాలకు వైద్యసహాయం అందిస్తు పశు వైద్యాధికారులకు సహాయంగా ఉంటున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమాను వర్తింపజేయాలి..

గోపాల మిత్రుల సేవలు అన్ని సమయంలో అందించాల్సి ఉంటుంది. రాత్రి సమయంలో పశువులకు చికిత్స చేయడానికి వెళ్లే సమయంలో అనుకోని ప్రమాదం ఎదురైతే వారి జీవితాలను గాలిలో పెట్టాల్సిందే. పలు సందర్భాల్లో పశువులకు చికిత్స అందించడానికి వెళ్లిన గోపాల మిత్రులు ప్రమాదాలకు గురై మృత్యువాత పొందిన కొన్ని సంఘటనలున్నాయి. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని గోపాల మిత్రులకు ప్రమాద బీమాను వర్తింపజేసి వారి కుటుంబాలకు ఆసరగా నిల్వాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉంది. అందే విధంగా ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని వారు గత కొన్నేళ్లుగా ప్రభుత్వాన్ని కోరుతున్న స్పందించిన దాఖలాలు లేవు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవాలని వారు కోరుతున్నారు.

ఆఫీస్ సబార్డినేట్‌గా నియమకం జరిగేనా..!?

చాలిచాలని వేతనాలతో పనిచేస్తు జీవితాలను నెట్టుకొస్తున్న గోపాల మిత్రలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రస్తుతం అందజేస్తున్న వేతనం 11050 రూపాయలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని కనీస వేతనంగా నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని కొంత కాలంగా కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గోపాల మిత్రులను (ఆఫీస్ సబార్డినేట్) ఓఎస్‌లుగా తీసుకుంటామని ప్రకటించారు. దీంతో గోపాల మిత్రలకు ఆశలు చిగురించాయి. మంత్రి చెప్పిన విధంగా తమను ఓఎస్‌లుగా తీసుకుంటే తమకు మేలు జరగడమే కాకుండా రెట్టింపు ఉత్సహంతో పనిచేస్తామని వారంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం గోపాల మిత్రల సేవలను గుర్తించి తమకు న్యాయం చేయా లని కోరుతున్నారు.

ప్రభుత్వం తమను ఆదుకోవాలి..

రాజన్న, గోపాల మిత్ర, మచ్చర్ల



చాలీచాలని వేతనంతో జీవితాలను నెట్టుకొస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రతీ నెలా క్రమం తప్పకుండా వేతనాలను అందించాలి. కాలక్రమేనా పశువుల సంఖ్య తగ్గిపోయింది. రైతులను వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలి. దీంతో పాడి పశువులు పెరిగి రైతులకు ఆసరాగా ఉంటుంది. గోపాల మిత్రలకు వేతనాలు పెంచిఆదుకోవాలి.

ప్రమాదకరంగా విద్యార్థినుల ప్రయాణం

డిచ్‌పల్లి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): చదువు కోసం పాఠశాల ముందు ప్రమాద భరితంగా రోడ్డు గుంతలమయంగా మారిన వర్షం నీటితో గోతులు నిండిన విద్యా ర్థులు మాత్రము పాఠశాలకు భయం గుప్పిట్లో వెళ్తు బోధన కొనసాగిస్తున్నారు. రాంపూర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట ఆర్‌అండ్‌బీ రోడ్డుపై మొరం, కంకర, ఇసుక లారీలు ఈ రోడ్డుపై వెళ్తు బీటీ రోడ్డును గోతులుగా మార్చారు. దీంతో గోతుల్లో వర్షపు నీరు నిలవడంతో గోతుల్లో విద్యార్థులు పడుతూ గాయాలపాలవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు కోరుతున్నారు.



రాంపూర్ పాఠశాల ఎదుట ప్రమాదకంగా రోడ్డుపై గుంత

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



ముప్కాల్ కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు



భారీ వాహనాలు తిరగడంతో బీటీ రోడ్డుపై గుంతలు పడిన కొత్తపల్లి, ముప్కాల్ రోడ్డు



దారి మళ్లిస్తున్న వాహనాలు

కొనసాగుతున్న అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు

● రూ. 42 కోట్లతో జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి పనులు

● బస్సుల దారి మళ్లింపుతో నష్టపోతున్న వ్యాపారులు

ముప్కాల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం అండర్ బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టింది. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా ముప్కాల్ శివారులోని 44వ జాతీయ రహదారిపై రూ. 42 కోట్లు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా పనులను ప్రారంభించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణాలతో పాటు మురికి కావుల పనులను కూడా ప్రారం భించారు. పనులు ప్రారంభానికి ముందు సర్వీస్ రోడ్డు నిర్మించక పోవడంతో వాహనాలను కొత్తపల్లి బైపాస్ మీదుగా ముప్కాల్‌లోని గాంధీచౌక్ నుంచి నిజామాబాద్, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసి బస్సులను వాహనాలను మళ్లించారు. అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చాలా రోజులుగా సాగుతుండడంతో బైపాస్ శివారు నుంచి ముప్కాల్ గాంధీ విగ్రహం, బస్టాండ్ వరకు వ్యాపారాలు జరగకా ఇబ్బందులకు గురవుతున్నారు. ముప్కాల్ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న దుకాణాలకు గత నాలుగు నెలలుగా గిరాకీలు లేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో సుమారు కిలో మీటర్ వరకు వాహనాల రాకపోకలు సాగకపోవడంతో వ్యాపారస్థులు తమ ఉపాధిని కోల్పోతున్నారు. బస్టాండ్‌కు ముందు నుంచి గాంధీ చౌక్ మీదుగా కొత్తపల్లి రోడ్డు వైపునుంచి వాహనాలు మళ్లించడంతో వీరి వ్యాపారాలు సాగడం లేదు. నాలుగు నెలలుగా గిరాకులు లేక మడిగెల కిరాయిలు కూడా కట్టలేని స్థితిలో ఉన్నామని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందుగానే తాత్కాలికంగానే సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేసివుంటే ఇబ్బందులు తప్పేవని వారు వాపోతున్నారు. పనులు ఎన్ని రోజులు కొనసాగుతాయే చెప్ప లేని పరిస్థితి నెలకొంది. ఇలా ఉండగా భారీ వాహనాలు ముప్కాల్ గ్రామం మీదుగా వెళ్లడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తపల్లి బైపాస్ వద్ద మూ లమలుపు ప్రమాదకరంగా ఉండడం వల్ల అటువైపు నుంచి వస్తున్న వాహనాలు గమనించకుంటే ప్రయా ణికుల కు ప్రమాదాలు తప్పవు. ముప్కాల్ నుంచి కొత్తపల్లి వెళ్లే రోడ్డు భారీ వాహనాలు నడుపడం వల్ల ఇటీవల నిర్మించి తారురోడ్డు గుంతలమయంగా మారింది. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా అధికారులు చొరవ చూపి అండర్ బ్రిడ్జి నిర్మాణం పనులు, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యాపారాలు నడవక ఉపాధి దెబ్బ తింటుంది..

- పోశెట్టి, వ్యాపారి



అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మందకొడిగా సాగుతుండడంతో వ్యాపారాలు దెబ్బతిన్నాయి. ఇక్కడి రోడ్డు మూసివేయడంతో బస్టాండ్ వరకు రాకపోకలు నిలిచిపోయి. దీంతో జన సంచారం లేక తమకు గిరాకులు రావడం లేదు. వ్యాపారాలు సరిగా సాగక దుకా ణాల కిరాయిలు చెల్లించలేని స్థితిలో ఉన్నాం. అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు పునరుద్ధరిస్తే మా వ్యాపారాలు సరిగా సాగుతాయి.

గ్రామీణ రహదారులకు మోక్షం



ఇలేగావ్ గ్రామానికి రోడ్డు వేసేది ఇక్కడే..

మద్నూర్, జూన్ 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి గాను జుక్కల్ నియోజకవర్గంలో రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేసింది. మారుమూల గ్రామాలకు సరైన రహదారులు లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వస్తే తమకేం వద్దని ఒక్క రోడ్డు వేస్తే చాలంటూ మొరపెట్టుకున్న గ్రామాల వారి కష్టాలకు చరమగీతం పాడుతూ పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేసింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ మేరకు నియోజక వర్గంలోని ఆయా గ్రామాల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. నూతనంగా నిర్మించే రోడ్లకు సీఆర్‌ఆర్ గ్రాంట్ నుంచి నిధులు మంజూరు అయినట్లు పంచాయితీ రాజ్ శాఖ అధికారులు వెల్లడించారు. మద్నూర్ మండలంలో రాచూర్ గ్రామానికి జాతీయ రహదారి 161 నుంచి 2.7 కిలో మీటర్ల రోడ్డుకు మూడు కోట్లు, అదేవిధంగా డోంగ్లి మండలం జిల్లా పరిషత్ రోడ్డు నుంచి మదన్ హిప్పర్గా ఇల్లేగావ్ 1.80 కిలో మీటర్ రోడ్డు నిర్మాణానికి రూ.2.20 కోట్లు, బిచ్కుంద మండలం పిడబ్ల్యూడీ రోడ్డు నుంచి మెక్కా వరకు 1.50 కిలో మీట ర్లకు రూ.1.50 కోట్లు, జుక్కల్ మండలంలో అప్రోచ్ రోడ్డు నుంచి భవాని తండా వరకు 1 కిలో మీటర్‌కు రూ. 1.20 కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి పెద్ద ఎడ్గి తండా వరకు రూ. 72 లక్షలు, పెద్ద కొడప్‌గల్ మంలం బాబుల్‌గావ్ జిల్లా పరి షత్ రోడ్డు నుంచి చింతల వాడి రోడ్డు వరకు రెండు కిలో మీటర్లకు గాను రూ. 2.40 కోట్లు, గుండూర్ నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఒక కిలో మీటర్‌కు రూ. 1.20 కోట్లు, పిట్లం మండలం కలహేర్ నుంచి సంగారెడ్డి జిల్లా సరిహద్దు వరకు 2.70 కిలో మీటర్‌కు రూ. 2.78 కోట్లు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ ఏఈ అరుణ్ వెల్లడించారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

రామారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కామారెడ్డి ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. రామారెడ్డి రైతు వేదిక కార్యక్రమంలో సోమవారం మండల ఐకేపీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా శక్తి కార్యక్రమాలు ఇన్ టైంలో చేయాలని పలు సలహాలు సూచనలు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి ఐకేపీ ఏపీఎం వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలకే ఆదర్శం

● 'పది'లో పదేళ్లుగా 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సదాశివనగర్ ఆదర్శ పాఠశాల

● నేషనల్ మీమ్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు 11మంది విద్యార్థుల ఎంపిక

● ప్రవేశ పరీక్షకు 500లకు పైగా దరఖాస్తులు



సదాశివనగర్ ఆదర్శ పాఠశాల

సదాశివనగర్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): విద్యలో ఆదర్శ పాఠశాలలకే ఆదర్శంగా నిలుస్తుంది సదాశివనగర్ ఆదర్శ పాఠశాల. 2013 సంవత్సరంలో పురుడు పోసుకున్న ఈ ఆదర్శ పాఠశాల ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ దినదినాభివృద్ధి అన్న చందంగా సదాశివనగర్ ఆదర్శ పాఠశాల ఎదగడం ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్న తీరు చూస్తే అర్థమవుతుంది. కళాశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఉపాధ్యాయులను అప్రమత్తం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందించడంలో విజయం సాధించినట్లు ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. 12 ఏళ్ల బదిలీలు లేకుండా పనిచేసిన ఉపాధ్యాయ బృందం ఒకేసారి బదిలి కావడంతో కొత్త ఉపాధ్యాయ బృందం రావడంతో ఆదర్శ పాఠశాల ఉనికి తగ్గుతుందేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందిన దశలో ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ తీసుకుని అనునిత్యం విద్యార్థులను గమనిస్తూ కొంత ఇబ్బందిగా ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపిస్తూ కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగడంతో గత ఫలితాలను తలగన్నే విధంగా ఈ సారి పదవతరగతి ఫలితాలు రావడం సంతోషపెట్టిన విషయం.

ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల వెల్లువ..

పాఠశాల ఏర్పడిన నాటి నుంచి ఈ ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు ఉన్నటువంటి పోటీ జిల్లాలోని ఏ పాఠశాలలో ఉండకపోవడం గమనార్హం. కేవలం ఆరో తరగతి ప్రవేశానికి 100సీట్లకు గానూ 500లకు పెగా దరఖాస్తులు రావడం ఆదర్శ పాఠశాల స్థాయిని గమనించవచ్చు. ఆరో తరగతి ప్రవేశం పొందిన విద్యార్థులు ఎట్టిపరిస్థితుల్లో పాఠశాలను వదిలిపెట్టి వెళ్లరు అనేది సదాశివనగర్ ఆదర్శ పాఠశాలకు దక్కిన గుర్తింపు. 2025-26 సంవత్సరానికి ఖాళీలు లేకపోయినప్పటికీ ఏడో తరగతిలో 111, 8వ తరగతిలో 94, 9వ తరగతిలో 52, పదవ తరగతిలో 20 మంది ఆదర్శపాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడం గొప్పవిషయం.

2024-25లో పదవతరగతి ఫలితాలు..

ఇటీవలి పదో తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణతతో విజయ ఢంకా మోగించగా 91మందికి 91మంది ఉత్తీర్ణత సాధించడం, 60 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించడం పాఠశాల ప్రగతిని తెలియజేస్తుంది. ఇంటర్ ఫలితాల్లో బైపీసీ 440మార్కులకు గానూ 434, ఎంపీసీలో 470మార్కులకు గానూ 445, సీఈసీలో 1000 మార్కులకు 970, 957 మార్కులు సాధించడం పాఠశాలకు, కళాశాలకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది.

పలు రంగాల్లో విద్యార్థులు సాధించిన విజయాలు..

ఆదర్శ పాఠశాల నుండి ఈ విద్యా సంవత్సరం వరకు 40మంది విద్యార్థులు ట్రిపల్ ఐటీలో స్థానం సంపాదించుకోగా, 100 మందికి పైగా ఇంజనీరింగ్‌లో, మెడిసిన్‌లో ఐదుగురు విద్యార్థులు, ఆర్మీలో 12 మంది, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 5గురు ఎంపిక య్యారు. ఈ సంవత్సరం నేషనల్ మీమ్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు 11మంది విద్యార్థులు ఎంపిక కావడంతో పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు రావడం జరిగింది.

ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెడతాం..

- రాజారెడ్డి, ప్రిన్సిపాల్



2024-25 సంవత్సరంలో పాఠశాల అధ్యాపక బృందం కొత్తగా రావడం, పదేళ్లుగా ఇక్కడే పనిచేసి విద్యార్థులతో సన్ని హితంగా ఉన్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోవడం పట్ల ప్రారంభంలో కొంత తడబడ్డాం. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థి కదలికలు లక్షణాలను గమనిస్తూ విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థి పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ముందుకు నడిచాం. పరిక్షల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికోసం ఉపాధ్యాయులు కొంత సమయం కేటాయించి అందరూ ఒకే స్థాయిలో ఉండే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాం. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం సహకారంతోనే దీన్ని సాధించాం.

సబ్ స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ఎప్పుడు!?

పెద్దకొడప్‌గల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు గాను మండల కేంద్రంలోని కాటేపల్లికి వెళ్లే రహదారిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నుం చి ప్రతి నిత్యం వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. విద్యుత్ సరఫరా చేసే సబ్ స్టేషన్ ప్రాంతం సున్నిత పరిధిలోకి వస్తుంది. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే ఈ సబ్‌స్టేషన్ చుట్టూ ప్రహరి లేక సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పగలు అయితే సబ్ స్టేషన్ ఆవరణలోకి ఎవరూ రాకుండ సిబ్బంది చూస్తున్న రాత్రి సమయంలో పశువులు గాని ఇతరులు గాని వస్తే ఇబ్బంది పాలయ్యే ప్రమాదం పొంచిఉంది. ఇతర మండలాలలోని సబ్‌స్టేషన్ల చుట్టూ ప్రహరీ గాని, కంచెగాని ఏర్పాటు చేసిన అధికారులు ఇక్కడ మాత్రం అలాగే వదిలివేశారు. ప్రమాద కరంగా ఉండే ఈ ప్రాంతం చుట్టూ ప్రహరీని గాని కంచెనుగాని ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ప్రహరీ లేని సబ్‌స్టేషన్ ప్రాంగణం

రైతులకు వరం.. పీఎం కిసాన్ మాన్‌ధన్

● 60 సంవత్సరాలు దాటిన రైతులకు పెన్షన్ పథకం

● 18 నుంచి 40 ఏళ్ల రైతులు అర్హులు

● రూ. 55 నుంచి ప్రీమియం

మద్నూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పథకం రైతులకు వరంగా మారనుంది. రైతులు వృద్దాప్యంలోకి వచ్చిన తరువాత వ్యవసాయం చేసుకున్న వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజన పథకాన్ని అమలు చేసింది. వృద్దాప్యంలోకి వచ్చాక చాలా మంది రైతులకు ఎలాంటి ఆదాయం వనరులు ఉండవు. ఈ నేపథ్యంలో వయస్సు పై బడిన చిన్న, సన్న కారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. వృద్ధాప్యంలోకి వచ్చాక చాలా మంది రైతులకు ఎలాంటి ఆదాయ వనరులు ఉండవు. ఈ నేపథ్యంలో వయసు పై బడిన చిన్న, సన్నకారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద 60 ఏళ్ళు నిండాక రైతులకు ప్రతినెల రూ. మూడు వేల చొప్పున పెన్షన్ జీవితకాలం అందుతుంది. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న రైతులు ఈ పథకంలో చేరేందుకు అర్హులు. భూ రికార్డుల్లో తమ పేరు ఉండి, రెండు హెక్టార్ల వరకు సాగు చేసేందుకు వీలుగా భూమి ఉన్న వారు ఈ పథకం కింద పేపు నమోదు చేసుకోవచ్చు. ఎప్పుడు నమోదు చేసుకున్న పెన్షన్ 60 ఏళ్లు దాటాకే వస్తుంది. నేషనల్ పెన్షన్ స్కీం, ఈఎస్ఐ స్కీం, ఈపీఎఫ్ పరిధిలో ఉన్నవారు, ఏదైనా ఇతర చట్టబద్ధ సామాజిక భద్రత పథకాల పరిధిలో ఉన్నవారు, ఉన్నత ఆర్థిక స్థితి కలిగిన వారు, ట్యాక్స్ ప్లేయర్లు, ఈ పథకానికి అర్హులు కాదు. ఈ పెన్షన్ అందే వరకు రైతులు కొంత ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. పథకంలో చేరే వారి వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది. రైతు చెల్లించిందంటే ప్రభుత్వం కూడా తనవంతుగా బీమా కంపెనీకి నగదు జమ చేస్తుంది.

● **ప్రీమియం వివరాలు**

18 నుంచి 40 సంవత్సరాల వయస్సు లోపు రైతులు ఈ పథకానికి అర్హులు. ప్రతినెల 55 రూపాయల నుంచి 200 రూపాయల వరకు ప్రీమియంను బ్యాంకు ఖాతా నుంచి చెల్లించాల్సి ఉంటుంది. రైతు చెల్లించిన ప్రీమియం మొత్తానికి కేంద్ర ప్రభుత్వం సమానంగా చెల్లిస్తుంది. రైతు 55 రూపాయలు జమ చేస్తే ప్రతినెల 110 రూపాయలు జమ అవుతుంది. 20 ఏళ్ల వారికి 80, 30 ఏళ్ళకు 105, 35 ఏళ్ళకు 150, 40 ఏళ్ళ వయస్సు వారికి 200 రూపాయలుగా ఉంటుంది. రైతు మరణిస్తే భార్య ఈ పథకాన్ని కొనసాగించవచ్చు. 60 ఏళ్ళ తరువాత రైతు మరణిస్తే భర్యాకు రూ.1500 పెన్షన్ వస్తుంది. రైతు ఫోటో, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్, వయస్సు నిర్ధారణ, సాగు భూమి, ఆదాయం వంటి వివరాలు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. కాగా ఈ కిసాన్ మాన్‌ధన్ పథకంలో చేరాలంటే కామన్ సర్వీస్ సెంటర్‌లో రైతులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి.

● **దరఖాస్తు చేసుకోవడం ఎలా..**

- పీఎం కిసాన్ లబ్దిదారులు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)లో పీఎం కిసాన్ కేఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- రైతు మొదట తన ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి.
- సీఎం కిసాన్ పథకానికి నమోదైన బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం డబ్బులను చెల్లించాలి. ప్రతినెల ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి పథకానికి జమ అవుతాయి.
- నామిని వివరాలను నమోదు చేయాలి.
- మాన్‌ధన్ దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకుని రైతు సంతకం చేసి పోర్టల్ అప్‌లోడ్ చేయాలి.
- వెంటనే మీకు పీఎం కిసాన్ మాన్ ధన్ పెన్షన్ కార్డు జనరేట్ అవుతుంది. కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ప్రతినెల బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం డబ్బులు పీఎంకేఎంవై పథకానికి ఆటోమెటిక్ జమ అవుతాయి.
- పీఎం కిసాన్ లబ్దిదారులు కానట్లయితే సీఎస్‌సీలో మాన్యువల్‌గా దరఖాస్తు చేసుకుని పెన్షన్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- ప్రీమియం డబ్బును నగదు రూపంలో చెల్లించాలి. ఆ తరువాత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలి.



పీఎం కిసాన్ మాన్‌ధన్ కార్డు

CLASSIFIEDS

CHANGE OF NAME

I, JAIDI RAGHUPATHI (OLD NAME) R/O H.NO: 3-117, BESIDE: SBI, ARGUL, ARMOOR, NIZAMABAD, TS. I HAVE CHANGED MY NAME AS JAIDI RAGHUPATHI REDDY (NEW NAME) S/O JAIDI BHOOMANNA

AJZ 234367

CHANGE OF NAME

I, FARHATUNNISA BEGUM (OLD NAME), R/O H.NO. 12-1-44/1, SANATH NAGAR, ARSAPALLY, NIZAMABAD, 503001, TG, INDIA. HEREBY DECLARE THAT I HAVE CHANGED MY NAME FARHAT BEGUM (NEW NAME)

AJZ 234367

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
ప్రతి 4 లైన్లకు 190/- అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra
FOR SALE BEAUTICIAN COMPUTERS MOBILE REPAIRING WANTED ELECTRONICS EDUCATION AUTOMOBILES

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
నిజామాబాద్: 99484 06282, కామారెడ్డి : 9985411453

జిల్లా కోర్టు జీపీగా శ్యామ్‌గోపాల్‌రావు బాధ్యతల స్వీకరణ

కామారెడ్డిటౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా శ్యామ్‌గోపాల్‌రావు సోమవారం ఏజీపీ జగన్నాథం నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయాధికారి వరప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని జిల్లా న్యాయాధికారి జీపీకి సూచించారు.

సన్మానించిన నాయకులు...

గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకమైన శ్యామ్‌గోపాల్‌రావును సోమవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ప్రభుత్వం తరఫున ఉత్తమవాదనలు వినిపించి కీర్తిని గడించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ లీగల్‌సెల్ ఛైర్మన్ దేవరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చాట్లరాజేశ్వర్, పీపీ సూర్య, ఏజీపీ షబ్నా, అడ్వకేట్స్ నిమ్మదామోదర్‌రెడ్డి, గజ్జల భిక్షపతి, గోవింద్‌రావు, కిరణ్ పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి బ్లూజాకెట్ల అందజేత

కామారెడ్డిటౌన్,జూన్ 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌లో పనిచేసే బ్లూకోర్టు సిబ్బందికి బ్లూజాకెట్స్, ట్రాఫిక్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి రిఫ్లెక్షన్ జాకెట్స్‌ను సీఐ నరహరి అందించారు. బ్లూకోర్టు సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండాలని జాకెట్లు అందించామని తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వడ్లం పాఠశాల విద్యార్థుల ఎంపిక

పెద్దకొడప్‌గల్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్లం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక అయినట్లు వడ్లం పాఠశాల పీడీ ధర్మేందర్ తెలిపారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన సబ్‌జూనియర్ అథ్లెటిక్ పోటీలలో వడ్లం పాఠశాలకు చెందిన రాంచరణ్, లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం, అర్చన 60 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్ రెండోస్థానం, పవిత్ర 60 మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్, హైజంప్ పోటీలలో మూడోస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు వచ్చేనెల 06న వరంగల్‌లో నిర్వహించనున్న పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బందితో పాటు, గ్రామస్తులు అభినందించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

కామారెడ్డిటౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుడికి న్యాయాధికారి మూడేళ్లజైలుశిక్ష విధించినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. మాచారెడ్డి మండలంలోని నెమలిగుట్ట తండాకు చెందిన జెరుపుల నవీన్ తన వదిన వేరే వారితో సన్నిహితంగా ఉంటుందనే అనుమానంతో 2017 ఫిబ్రవరి 24న మాంసం కోసే కత్తితో ఆమెను పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని కోర్టులో హాజరుపరచగా నిందితుడికి 2023లో న్యాయమూర్తి మూడేళ్లజైలు శిక్ష, జరిమానా విధించాడని తెలిపారు. అనంతరం నిందితుడు కోర్టులో అప్పీల్ చేయగా జిల్లా న్యాయాధికారి వరప్రసాద్ విచారణ చేపట్టి నిందితుడికి మూడేళ్లజైలు శిక్ష, రూ.100 జరిమానా విధించారని తెలిపారు.

సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా పాలకవర్గ సభ్యులకు శిక్షణ

మద్నూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో ఉమ్మడి మద్నూర్ మండల మహిళా సంఘాల పాలకవర్గసభ్యులకు సెర్ప్ ఆధ్వర్యంలో మొదటిరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీ జంగమ్మ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా సెర్ప్ పనిచేస్తుందని గుర్తుచేశారు. అదేవిధంగా పాలకవర్గం సభ్యులు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలో తెలిపారు. గ్రామ సంఘంలో ఉండే పదాధికారులైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శి కోశాధికారి తమ విధుల్లో నిర్వహించే బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, సీఆర్పీలు నర్సింగమ్మ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నసురుల్లాబాద్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని నెమలి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులు త్వరగా చేపడితే విడతల వారీగా లబ్ధిదారులకు బిల్లులను అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ నసీమా, గ్రామపంచాయతీ సెక్రెటరీ హనుమవ్వ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్లాస్‌ల కోసం స్మార్ట్‌టీవీ అందజేత

కామారెడ్డిటౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ఉర్దు, ఇంగ్లీషు మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆన్‌లైన్ క్లాస్‌ల కోసం మాజీ కౌన్సిలర్ తేజపుమానసప్రసాద్ రూ.25 వేల తో స్మార్ట్ టీవీ అందించారు. టీవీని సోమవారం డీఈవో రాజు ప్రారం భించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి బోధనపరికరాలు అందేలా కృషిచేసిన ప్రసాద్‌ను అభినందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యార్థం ఇతర పరికరాలను అందించేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నహిద్‌పాతిమా, స్కూల్ స్టాఫ్ కుర్షిద్, రిజ్వానా, రాఫత్, కాలనీవాసులు కృష్ణ,షైమద్, ఇలియాస్, అర్షద్,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో బీజేవైఎం మండల స్థాయి సమావేశం

దోమకొండ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో బీజేవైఎం మండలస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షులు కంది మనోజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక కార్యకర్త క్రియాశీలకంగా పనిచేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ స్థానాలను గెలుపొందడమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయాగ్రామాల బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలపై అఘాయిత్యం చేసిన వారిపై క్రిమినల్ కేసులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సివిల్ న్యాయాధికారి నాగరాణి

రామారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మహిళలపై అఘాయిత్యం చేసిన వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేస్తారని కామారెడ్డి జిల్లా సివిల్ న్యాయాధికారి టి.నాగరాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రభావితం చేసిన వారికి, చేసిన వారికి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. రైతు రుణాలపై బ్యాంకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామారెడ్డి ఎస్సై రాజారాం, ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి, ఐకేపీ ఏపీఎం ప్రసన్నకుమార్, మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, రెడ్డిపేట్ ఎస్‌బీఐ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

బాన్సువాడటౌన్ , జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ మలిదశ ఉద్యమకారులు సోమవారం పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యానిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం, సంక్షేమబోర్డు, హెల్త్‌కార్డు, సంక్షేమ పథకాలలో 20 శాతం ప్రత్యేకహోదా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీక్షలో జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్త, ఉపాధ్యక్షుడు హన్మాండ్లు, సాయిరాం, బాబాగౌడ్ తదితరులున్నారు.

మారుమూల పల్లెల అభివృద్ధే లక్ష్యం



డోంగ్లిలో బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



బిచ్కుందలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం డోంగ్లి మండలంలోని ఇలెగావ్ గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. మారుమూల గ్రామాలకు రోడ్డుసౌకర్యం లేక గ్రామాలు వెనుకబడిపోతున్నాయని, ప్రతి గ్రామానికి రోడ్డుసౌకర్యం ఉన్నట్లయితే అభివృ ద్ధితో పాటు ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉంటారని అన్నారు. రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో బీటీరోడ్ల నిర్మాణానికి గాను సీఆర్ఆర్ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఈ రవీందర్ బాబు, ఏఈ అరుణ్, మాజీ ఎంపీటీసీ హనుమంత్ రావు దేశాయి, నాయకులు చాంద్ పటేల్, గౌస్ పటేల్ పాల్గొన్నారు.

● జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు

పేదింటి ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు. సోమవారం డోంగ్లి మండలంలోని ఇలెగావ్ గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జుక్కల్ : నియోజకవర్గంలో బిచ్కుంద, మద్నూర్, జుక్కల్ మండలాల్లో వివిధ గ్రామాలలో సుమారు 8 కోట్ల నిధులతో బీటీ రహదారులకు ప్రారంభించడానికి శిలాఫలకం ఆవిష్కరించినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా పథకం ద్వారా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.

బిచ్కుంద : రోడ్డు లేక ఏళ్లతరబడి ఇబ్బందులు పడుతున్న ప్రజాసమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సోమవారం మండలంలోని మొక్కాగ్రామానికి కోటి 50 లక్షల వ్యయంతో బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రోడ్డులేక అవస్థలు పడిన గ్రామస్తులకు మెరుగైన రవాణా వ్యవస్థ ఏర్పాటుచేశామని తెలిపారు. కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, నాగనాథ్, నౌషానాయక్, శెట్లుర్, మెక్కా పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీకి సన్మానం



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న నాయకులు

భిక్కనూరు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నియామకమైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. షబ్బీర్‌అలీ నిజామాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద స్వాగతం పలికి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించేలా కృషిచేయాలని షబ్బీర్‌అలీ కరణ్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ, కామారెడ్డి ఛైర్మన్‌లు పాత రాజు, లక్ష్మీరాజాగౌడ్, బీబీపేట మండల అధ్యక్షుడు రమేష్, కిషన్‌రావు, వినోద్‌గౌడ్, కొండల్‌రెడ్డి, శశికుమార్, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు

బాన్సువాడటౌన్ , జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే పురస్కరించుకుని సోమవారం మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటరమణ, దుద్దాల అంజిరెడ్డి, ఖలీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్ప, మోహన్ నాయక్, నక్క ప్రవీణ్ తదితరులున్నారు.

విద్యుత్‌షాక్‌తో రెండు మేకలు మృతి

భిక్కనూరు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీటీఎస్ చౌరస్తా వద్ద జంగంపల్లి గ్రామానికి చెందిన కొత్తల్ల నరేష్‌కు చెందిన రెండు మేకలు విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు గ్రామకురుమ సంఘం ప్రతినిధులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటీఎస్ చౌరస్తాలోని ట్రాన్స్‌ఫారం ఎర్తింగ్ వైరు తగిలి పెద్ద మేకపోతు, మేక అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు.

భూ భారతి దరఖాస్తు ఫారాల పరిశీలన

రామారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి సర్వే దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. తహసీల్దార్ ఉమలత ఆదేశాల మేరకు రాజకీయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, వివిధరకాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. సోమవారం భూ భారతి సర్వే ప్రకారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో, తండాల్లో చాలా రకాలుగా దరఖాస్తులను అప్పగించారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉమలత, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికాంత్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, సర్వేయర్ పాల్గొన్నారు.

గజ్యానాయక్ తండాలో న్యాయ అవగాహన సదస్సు



మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

మాచారెడ్డి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని గజ్యానాయక్ తండాలో సోమవారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.నాగరాణి మాట్లాడుతూ బ్యాంకు రుణాలు, ఉచిత న్యాయసహాయం, ప్రభుత్వ పథకాలు, బాల్య వివాహ నిషేధిత చట్టం, ఫోక్సో చట్టం, మహిళల హక్కులు, పిల్లల రక్షణ, తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆస్మా, జీవన్, న్యాయ సేవాధికారి సంస్థ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్మాజీపూర్ గ్రామానికి చెందిన రొడ్డనర్సింహులు (45) ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలు సుకున్న బాజీ మున్సిపల్‌ఛైర్మన్ సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయనతో పాటు మాజీసర్పంచ్ మాధవి దత్తు, వెల్లుట్ల సంతోష్ కుమార్, సంగయ్య, పెంటయ్య, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన పాఠశాల భవనం నిర్మించాలని వినతి



ఎల్లారెడ్డి ఎంఈవో రాజుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, జూన్ 30 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని నాల్గోవార్డు దేవునిపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం పై కప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయని, బేస్మెంట్ కూలిపోయే స్థితిలో ఉందని దీంతో శిథిలావ్యవస్థకు చేరిందని సోమవారం దేవుని పల్లికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎల్లారెడ్డి మండల విద్యా శాఖ అధికారి లింగపురం రాజులుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనంలో ఉన్న పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నూతన భవన నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, నీల రవి పాల్గొన్నారు.

'గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి'

మాచారెడ్డి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాచారెడ్డి ఎస్సై అనిల్ అన్నారు. సోమవారం మండలంలోని వాడి గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం ఆన్‌లైన్ మోసాలు, సైబర్‌నేరాలు, తదితర అంశాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి

భిక్కనూరు, జూన్ 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని భిక్కనూరు మండల వైద్యాధికారిణీ యేమిమా అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బందితో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నిరంతరం మురికికాలువలు శుభ్రం చేసేలా జీపీ సిబ్బందికి వివరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ అకౌంట్ ద్వారా చెల్లింపులు జరపాలని వినతి

దోమకొండ, జూన్ 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 3270 పింఛన్లను పోస్టాఫీసు దుబ్బబంగ్లాలో ఇద్దరు సిబ్బంది మాత్రమే పంపిణీ చేస్తున్నారని పింఛన్‌దారులు వాపోయారు. ఇబ్బందులు కలగకుండా బ్యాంకు అకౌంట్ ద్వారా డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని మాజీ జడ్పీటీసీ తిరుమలగౌడ్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో 7291 ఆసరా పింఛన్లు ప్రతినెల అందజేస్తున్నారని, దోమకొండ గ్రామంలోనే 3270 పింఛన్లు ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు తదితరులున్నారు.

రైతన్నకు భరోసా!

(5వ పేజీ తరువాయి)

7,921 మంది రైతులకు రూ.8.00కోట్లు రావాల్సిఉండగా ఇందులో 7,296 మందిరైతులకు రూ.7.74 కోట్లు వచ్చాయి. రామారెడ్డి మండలంలో 11,692 మంది రైతులకు రూ.9.69కోట్లు రావాల్సిఉండగా ఇందులో 10,865 మందిరైతులకు రూ.09.36 కోట్లు వచ్చాయి. సదాశివనగర్ మండలంలో 16,986 మంది రైతులకు రూ.17.99 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 16,329 మందిరైతులకు రూ.17.64 కోట్లు వచ్చాయి. గాంధారి మండలంలో 20,719 మంది రైతులకు రూ.26.95కోట్లు రావాల్సిఉండగా ఇందులో 19,772 మందిరైతులకు రూ.26.46 కోట్లు వచ్చాయి. రాజంపేట మండలంలో 10,470 మంది రైతులకు రూ.08.68కోట్లు రావాల్సిఉండగా ఇందులో 9,955 మందిరైతులకు రూ.8.46 కోట్లు వచ్చాయి. తాడ్వాయి మండలంలో 16,763 మంది రైతులకు రూ.18.71 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 15,833 మందిరైతులకు రూ.18.28 కోట్లు వచ్చాయి.లింగంపేట మండలంలో 18,856 మంది రైతులకు రూ.15.80 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 17,359 మందిరైతులకు రూ.15.22 కోట్లు వచ్చాయి. ఎల్లారెడ్డి మండలంలో 14,629 మంది రైతులకు రూ.9.92 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 13,547 మందిరైతులకు రూ.9.68 కోట్లు వచ్చాయి. నాగిరెడ్డిపేట మండలంలో 13,991 మంది రైతులకు రూ.9.90 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 13,318 మందిరైతులకు రూ.9.68 కోట్లు వచ్చాయి. నిజాంసాగర్ మండలంలో 7,116 మంది రైతులకు రూ.5.56కోట్లు రావాల్సిఉండగా ఇందులో 6,749 మందిరైతులకు రూ.5.47 కోట్లు వచ్చాయి. మహమ్మద్‌నగర్ మండలంలో 6,554 మంది రైతులకు రూ.4.50కోట్లు రావాల్సిఉండగా ఇందులో 6,154 మందిరైతులకు రూ.4.37 కోట్లు వచ్చాయి. పిట్లం మండలంలో 17,291మంది రైతులకు రూ.16.18 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 16,375 మందిరైతులకు రూ.15.81 కోట్లు వచ్చాయి. పెద్దకొడప్‌గల్ మండలంలో 8,099 మంది రైతులకు రూ.10.05 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 7,537 మందిరైతులకు రూ.9.84 కోట్లు వచ్చాయి. జుక్కల్ మండలంలో 18,513 మంది రైతులకు రూ.23.16 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 17,007 మందిరైతులకు రూ.22.70 కోట్లు వచ్చాయి. బిచ్కుంద మండలంలో 19,339 మంది రైతులకు రూ.19.46 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 17,495 మందిరైతులకు రూ.18.93 కోట్లు వచ్చాయి. మద్నూర్ మండలంలో 15,693మంది రైతులకు రూ.18.77 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 14,433 మందిరైతులకు రూ.18.41 కోట్లు వచ్చాయి. డొంగ్లి మండలంలో 8,831 మంది రైతులకు రూ.11.21కోట్లు రావాల్సిఉండగా ఇందులో 8,257 మందిరైతులకు రూ.10.96 కోట్లు వచ్చాయి. బాన్సువాడ మండలంలో 15,034మంది రైతులకు రూ.12.22కోట్లు రావాల్సిఉండగా ఇందులో 13,906 మందిరైతులకు రూ.11.91 కోట్లు వచ్చాయి. బీర్కూర్ మండలంలో 9,631 మంది రైతులకు రూ.8.79 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 9,071 మందిరైతులకు రూ.8.53 కోట్లు వచ్చాయి. నస్రుల్లాబాద్ మండలంలో 10,032మంది రైతులకు రూ.7.85 కోట్లు రావాల్సిఉండగా ఇందులో 9,260 మందిరైతులకు రూ.7.51 కోట్లు వచ్చాయి.

బిల్లులు రాక.. వడ్డీలు కట్టలేక..

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● రెండేళ్లుగా పెండింగ్‌లోనే బిల్లులు ఇలా...

(5వ పేజీ తరువాయి)

గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మాజీ సర్పంచ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు కాకపోయినప్పటికీ బయట నుంచి అప్పులు తీసుకువచ్చి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగా పల్లె ప్రకృతి వనాల నిర్మాణ పనులు, వీధి దీపాలు, శానిటేషన్, మంచినీటి బావి మోటార్ల మరమ్మతులు, నర్సరీల నిర్వహణ, మోటార్ల, స్టార్టర్ల కొనుగోలు, అవెన్యూ ప్లాంటేషన్, మొక్కల కొనుగోలు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డు నిర్మాణ పనులు, ట్రాక్టర్ ఈఎంఐ, డీజిల్ మెయింటెనెన్స్ ఖర్చులతో పాటు సీసీ రోడ్ల నిర్మాణలు, సైడ్ కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల క్రితం మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బకాయిల వివరాలను ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తీసుకుంది.

పాఠశాల ఆవరణలోని టాయిలెట్లను కూల్చేసిన వారిపై చర్యలేవి?

(5వ పేజీ తరువాయి)

అధికారులు ఎవరూ స్పందించడం లేదు. వెలగనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల కొనసాగుతోంది. అప్పుడు ప్రభుత్వం సుమారు రూ.2లక్షలతో టాయిలెట్లను బాత్‌రూమ్‌లను 20ఏళ్ల క్రితం నిర్మించారు. బాత్‌రూమ్, టాయిలెట్లు పక్కనే వంటగదిని కూడా నిర్మాణం చేశారు. 20ఏళ్ల నుంచి వీటిని వంట ఏజెన్సీ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు బాలబాలికలు వినియోగించుకుంటున్నారు. అయితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ కట్టడాలను కూల్చివేశాడు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు అడ్డుకున్నా సదరు వ్యక్తి ఆగడాలు ఆగలేకపోయాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల హెచ్‌ఎం కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పాఠశాల ఆవరణలో కూల్చివేసిన టాయిలెట్ల విషయంలో వి ద్యాశాఖ అధికారులు సైతం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనిపై వివరణ కోరేందుకు 'ఆంధ్రజ్యోతి' విద్యాశాఖ అధికారిని ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. స్థానిక ఎస్సై బాన్సువాడకు అత్యవసర సమావేశానికి వెళ్లారని తెలిసింది.

టీఎన్‌జీవోస్ కేంద్ర సభ్యుడికి సన్మానం



శివకుమార్‌ను సన్మానిస్తున్న జిల్లా టీఎన్‌జీవోస్

కామారె డ్డిటౌన్, జూన్ 30(ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం కార్యవర్గసభ్యునిగా ఎన్నికైన శివకుమార్‌ను సోమవారం జిల్లా టీఎన్‌జీవోస్ సన్మానించారు. ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రస్థాయి నాయకత్వంతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డికోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగరాజు,సహధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యాక్షులు లక్ష్మన్, రాజేశ్వర్, రాజ్యలక్ష్మీ, జాయింట్ సెక్రటరీ రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాలోత్ తండాలో ఇంటింటికి వైద్యపరీక్షలు

లింగంపేట, జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాలోత్ తండాలో సోమవారం ఇంటింటికి వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అరుణకు డెంగ్యూజ్వరం రావడంతో గ్రామంలో వైద్యశిబిరం నిర్వ హించి ఇంటింటికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 30 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా ఎవరికీ జ్వరం నిర్ధారణ కాలేదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి తెలిపారు. గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ యంత్రంతో ఫాగింగ్ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రాధిక, కార్యదర్శి రాజ్యలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడం అదృష్టంగా భావిస్తున్నా..

● కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి



మున్నూరుకాపు కుల సంఘాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాజంపేట, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెర వేర్చడం అదృష్టంగా భావిస్తున్నానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పొందుర్తి, తలమడ్ల, శివాయిపల్లి, పెద్దాయిపల్లి, ఆరేపల్లి, ఆరేపల్లి తండా, గ్రామాలలో ఎన్నికలలో ఇచ్చిన మాటప్రకారం తన సొంత నిధులతో నిర్మించిన వివిధ కులసంఘాల భవనాలను ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలందించే అదృష్టం తనకు రావడం సంతోషకరమని తెలిపారు. ఆరేపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసి ఐలమ్మ పోరాట ప్రతిమను యావత్ తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరువలేరన్నారు. ఐలమ్మ పోరాటం ఫలితంగానే తెలంగాణ రైతాంగసాయుధ పోరాటం నిజం నిరంకుశపాలనకు చరమగీతం పాడిందన్నారు. ఐలమ్మ ఆశయసాధనకు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, కులసంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - సితారే జమీన్ ఫర్
ప్రియా 70 - 8 వసంతాలు
ప్రియా 35 - కుబేర

బాన్సువాడ

మహేశ్వరి - కుబేర
వెంకటేశ్వర - కన్నప్ప

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

